మీ వార్త మాకు పంపండి: 92949 92992
20.07.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల
సంపుటి 01 | సంచిక 93
TELANGANA CAPITAL
# తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
కాంప్లిమెంటరీ కాపీ www.telanganacapitalnews.com
పేజీలు 04




# రైతుల సూచనల మేరకే రైతు భరోసా

- అభిప్రాయాలను క్రోడీకరించి విధాన నిర్ణయం తీసుకుంటాం..
- రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం
- అతి త్వరలో పంటల బీమా పథకానికి రూపకల్పన
- రైతు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది..
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు
- కరీంనగర్‌లో రైతు భరోసా అమలుపై మంత్రివర్గ ఉప సంఘం రైతుల నుంచి అభిప్రాయాల సేకరణ

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్ బ్యూరో)

తెలంగాణలోని రైతులందరి సూచనలు అభిప్రాయాలను క్రోడీకరించి రైతు భరోసాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రైతు సంక్షేమానికే తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. మా దిశగా ముందుకెళ్తున్నామని తెలిపారు. శుక్రవారం కరీంనగర్ బైపాస్ రోడ్ లోని వీ కన్వెన్షన్ హాల్లో రైతు భరోసా పథకం అమలుపై ఏర్పాటు చేసిన సమావేశంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి రైతుల నుంచి మంత్రి వర్గ ఉప సంఘం అభిప్రాయాలు సేకరించింది. ఈ సమావేశానికి జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ ఎమ్మెల్యేలు,కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల బృందం రైతుల నుంచి అభిప్రాయం సేకరించింది.

2



## సంజయ్.. కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తావా?

- 70శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తించలేదనడం అవాస్తవం
- వెంటనే రైతులకు క్షమాపణలు చెప్పాలి
- రాష్ట మంత్రి పొన్నం ప్రభాకర్

4



## వైద్యుల నిర్లక్ష్యం.. పసిపాప మృతి

- అనుమతి లేకుండా ఆసుపత్రుల నిర్వహణ?
- ప్రజారోగ్యంతో చెలగాటం
- గర్భిణులకు విచ్చలవిడిగా సీజేరియన్లు
- స్కానింగ్‌ల పేరిట దోపిడీ
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన గొడవ!
- ఆసుపత్రికి తాళం వేసి బాధితుల నిరసన
- పట్టించుకోని వైద్యాధికారులు

3

తెలంగాణ క్యాపిటల్ 2
www.telanganacapitalnews.com
కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | శనివారం 20 జూలై 2024

# రైతుల సూచనల మేరకే.. రైతు భరోసా అమలు

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్ బ్యూరో:** తెలంగాణలోని రైతులందరి సూచనలు అభిప్రాయాలను క్రోడీ కరించి రైతు భరోసాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుం టుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రైతు సంక్షేమానికే తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. మా దిశగా ముందుకెళ్తున్నామని తెలిపారు. శుక్రవారం కరీంనగర్ బైపాస్ రోడ్‌లోని వీ కన్వెన్షన్ హాల్లో రైతు భరోసా పథకం అమలుపై ఏర్పాటు చేసిన సమావేశంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి రైతుల నుంచి మంత్రి వర్గ ఉప సంఘం అభిప్రాయాలు సేకరించింది. ఈ సమావేశా నికి జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ ఎమ్మెల్యేలు, కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా మంత్రుల బృందం రైతుల నుంచి అభిప్రాయం సేకరించింది. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతు భరోసాను అందించేందుకు రైతుల నుంచి అభిప్రాయాలను స్వీకరిస్తున్నామని తెలిపారు. వారి సూచనలు అభిప్రాయాలను పరిగణను లకు తీసుకొని రైతు భరోసాను పకడ్బందీగా అమలు చేస్తామని, వ్యవసాయ రంగం అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని చె ప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, ఎంత కష్టమొచ్చినా తమ ప్రభుత్వం రైతు లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. పంటల బీమా పథకం కూడా అమలు చేసేందుకు రూపకల్పన చేస్తున్నామని వెల్లడించారు. అతి త్వరలో ఈ పథకాన్ని అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. పంట నష్టపోయిన రైతులను పంటల బీమా ద్వారా సాయం అందించి ఆర్థికంగా ఆదుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వమే భీమా డబ్బులను చెల్లించి పంటల బీమా అమలు చేస్తుందని తెలిపారు. రైతులు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేదని పేర్కొన్నా రు. కరీంనగర్ జిల్లాలో రైతులు



ఆయిల్ ఫామ్ సాగు పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ నంబర్ వన్‌గా నిలవాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు గడించవచ్చని, ఇతర పంటలు అంతర పంటగా సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావే శంలో ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాసు, లక్ష్మణ్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ సలహాదారు హర్కర్ వేణుగోపాల్, మానకొండూర్, పెద్దపెల్లి, రామగుండం ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, చింతకుంట విజయ రమణారావు, మక్కాన్ సింగ్ ఠాకూర్, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లు పమేలా సత్పతి, సందీప్ కుమార్, సత్యప్రసాద్, కోయ శ్రీహర్ష,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### రైతును రాజు చేయడమే లక్ష్యం: శ్రీధర్ బాబు



తమ ప్రభుత్వం రైతును రాజు చేయడమే లక్ష్యంగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రైతుల సూచనల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకునేందుకే రైతు భరోసా పై సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వారి అభిప్రాయాలను తీసుకొని విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఆరు నూరైనా రుణమాఫీ అమలు అమలు చేస్తామని చెప్పి నెరవేరుస్తున్నామని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఏనాడు రైతుల గురించి మాట్లాడలేదని, వారి వైఖరి మార్చుకోవాలని సూచించారు. రుణమాఫీ బృహత్తర కార్యక్రమమని, రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని తెలిపారు. ఆరు నూరైనా అన్ని గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపిస్తున్నామని పేర్కొన్నారు.

### రుణమాఫీ చరిత్రలో నిలిచిపోతుంది: ఉత్తమ్ కుమార్



రైతు రుణమాఫీ పథకం చరిత్రలో నిలిచిపోతుందని సాగునీటి, పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 18 న ఒక్కరోజే 11 లక్షల మంది రైతుల ఖాతాల్లో 7000 కోట్లు జమ చేసిందని పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలో ఒకేసారి ఇంత స్థాయిలో ఎక్కడ రుణమాఫీ జరగలేదని పేర్కొన్నారు. సోనియా, రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తమ ప్రభుత్వం నిలబెట్టుకుందని ఆ ప్రక్రియలో భాగంగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో తాను భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో 25 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, తమ ప్రభుత్వం ఏడు నెలల్లో 31 వేల కోట్ల రుణమాఫీ చేస్తున్నదని తెలిపారు.

### ప్రతిపక్షాల గ్లోబల్ ప్రచారాన్ని నమ్మవద్దు: పొంగులేటి



రైతు భరోసాపై ప్రతిపక్షాలు చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని రెవెన్యూ, హౌసింగ్, పౌరసరపరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని వారి సూచనల ప్రకారమే రైతు భరోసా అందిస్తామని తెలిపారు. గత పాలకులు నాలుగు గోడల మధ్య కూర్చొని విధానమైన నిర్ణయాలు తీసుకునే వారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అలా కాకుండా రైతుల అభిప్రాయాలను సూచనలను తీసుకొని రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు. నిజమైన రైతులకు పెట్టుబడి సాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఐటి దాఖలు చేసే రైతులకు కూడా రైతు భరోసా అందిస్తామని, దీనిపై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని స్పష్టం చేశారు.

### రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా..: పొన్నం

రైతుల ఆకాంక్షల కనుగుణంగా రైతు భరోసా పథకం అమలు చేస్తామని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. వ్యవసాయము, రైతులకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. రైతులను రాజులు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రైతులు, రైతు సంఘాల నాయకులు, మేధావులు, రాజకీయ పార్టీల నాయకులు అందరి సూచనలు తీసుకొని రైతు భరోసాను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని పేర్కొన్నారు. ఎన్ని అవంతరాలు ఎదురైనా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని తెలిపారు. ప్రతిపక్షాలు ప్రజలను పక్కదారి పట్టించడం ఇకనైనా మానుకోవాలని సూచించారు.



## పారదర్శక పాలనే లక్ష్యం

### నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** పారదర్శకమైన ప్రజా పాలన అందించాడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటి పారుదల అండ్ పౌరసరఫరాల శాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోనీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమీషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలని, జిల్లా ఇంచార్జి మంత్రిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో జిల్లా పోలీస్ యంత్రాంగం ఎక్కడ కూడా రాజీపడకుండా పనిచేయాలన్నారు. త్వరలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అన్ని విభాగాల అధికారులతో పూర్తిస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తానని అన్నారు.



- అనుమతి లేకుండా ఆసుపత్రుల నిర్వహణ?
- ప్రజారోగ్యంతో చెలగాటం
- గర్భిణులకు విచ్చలవిడిగా సీజేరియన్లు
- స్కానింగ్‌ల పేరిట దోపిడీ
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన గొడవ!
- ఆసుపత్రికి తాళం వేసి బాధితుల నిరసన
- పట్టించుకోని వైద్యాధికారులు





# వైద్యుల నిర్లక్ష్యం.. పసిపాప మృతి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** వివాదాలకు కేరాఫ్ అడ్రస్ బెజ్జంకి మండల కేంద్రం లో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రి మారింది. ప్రతి ఏటా ఈ ఆసుపత్రి యందు ఏదో ఒక వివాదం అవ్వడం తరువాత డాక్టర్ సాబ్ అనుచర గళంతో రాజీ కుదుర్చుకోవడం వెన్నతో పెట్టిన విద్యగా మారింది. ప్రతి ఏటా ఏదో ఒక సమస్య తో ఆసుపత్రి యందు మరణించడం లేదా రోగులకు ఏదైనా పెద్ద సమస్య క్రియేట్ చేసి ఎక్కువ డబ్బులు గుజుతున్నారని ఆరోపణలు సైతం ఉన్నాయి. శుక్రవారం నర్సింగ్ హెూంలో బెజ్జంకి మండలం ఎల్లంపల్లి కి చెందిన మహిళ కి శిశువు మరణించడం తో ఆసుపత్రి సిబ్బంది నిర్లక్షం వల్లే తమ బిడ్డ చనిపోయిందని సకాలంలో వారు స్పందించి ఉంటే నా బిడ్డ బతికేదని కుటుంబసభ్యులు ఆసుపత్రి ముందు ఆందోళన చేశారు. బాధిత కుటుంబసభ్యుల కథనం మేరకు మండలం లోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన నరేష్ భార్య వర్షిణి బెజ్జంకి లోని నర్సింగ్ హెూమ్ ఆసుపత్రికి తీసుకు వచ్చారు శుక్రవారం ఉదయం శస్త్రచికిత్స చేయడం తో ఆడబిడ్డకి జన్మ నిచ్చారు. అప్పుడే పుట్టిన శిశువు కకావడంతో ఆసుపత్రి వారు కరీంనగర్ పిల్లల ఆసుపత్రికి తీసుకువెళ్లాలని డాక్టర్లు సూచించడంతో ఆసుపత్రి లో అంబులెన్స్ లేక పోవడం వారి స్వంత కారు రావడం లేటు కావడంతో మార్గమధ్య లో శిశువు మృతి చెందిందని ఓ ప్రైవేట్ పిల్లల ఆసుపత్రి వైద్యులు ధ్రువీకరించారు. ఇక్కడ వైద్యుల నిర్లక్షంతోనే చిన్నారుల సంరక్షణకి జాగ్రత్తలు , చర్యలు తీసుకోక పోవడం వాళ్లే మా బిడ్డ మృతి చెందిందని కుటుంబసభ్యులు, బంధువులు హాస్పిటల్ కి తాళం వేసి నిరసన తెలిపారు. నిండు ప్రాణాలు వైద్యుల నిర్లక్ష్యంతో పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెజ్జంకి మండలం ఓ నర్సింగ్ హెూమ్ హాస్పిటల్లో విచ్చలవిడిగా గర్భిణులకు సీజేరియాన్ లు చేస్తూ ధనార్జన ధ్యేయంగా పని చేస్తున్నదని, స్కానింగ్ ల పేరట దోచుకుంటున్నారు. ఈ సంఘటన మండలంలో సంచలనం కలిగించింది వైద్యుల నిర్లక్ష్యానికి పాప బలి అయ్యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్ సిద్దిపేట గ్రామీణ సీఐ శ్రీను, ఎస్ఐ కృష్ణారెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేపిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యకుడు ఒగ్గు దామోదర్ , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యకులు మహిపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్ ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యకులు సంగెం మధు, జిల్ల ప్రభాకర్ తదితరులు సంఘీభావం తెలిపారు.

### అనుమతి లేకుండా ఎలా నిర్వహిస్తున్నట్టు?

పూర్తి స్థాయి అనుమతులు లేకుండా సరైన సిబ్బంది లేకుండా ఆసుపత్రి ఎలా నిర్వహిస్తున్నారని జిల్లా వైద్యాధి కారి మాముళ్ల మత్తులో ఇలాంటి నిబంధనలకు విరుద్ధమగా నడుస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవడం లేదని అందుకే ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు విచ్చల విడిగా ధనార్జనే ధ్యేయమంగా రెచ్చి పోయి అమాయకమైన ప్రజల జీవితాలతో చలగటం ఆడుతున్నారని జిల్లా కలెక్టర్ మరియు డిఎంఅండ్‌హెచ్ఓలు ఈ ప్రైవేట్ ఆసుపత్రిని సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## జర్నలిస్టులకు బస్సుల్లో రాష్ట్రమంతటా
# ఉచిత ప్రయాణం కల్పించాలి

*రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరిన*
*TUWJ (IJU) పెద్దపల్లి జిల్లా శాఖ*

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కాల్వశ్రీరాంపూర్ (పెద్దపల్లి):** ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులందరికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కోరారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జరిగిన ఫామ్ ఆయిల్ రైతుల సభకు హాజరైన మంత్రికి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించిందని తెలిపారు. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల సర్వీసులో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారని, స్టేట్ అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచితంగా, ఇతర జిల్లాలో ప్రయాణించేందుకు 1/3వ వంతు చార్జీలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే అక్రిడేషన్ కార్డులు గల జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బాలె శివప్రసాద్, సోన్నాయి టెంకం చంద్రమౌళి, రావి కోటేశ్వర్లు ఆర్ మృత్యుంజయం, గుడ్ల శ్రీనివాస్, అనంతరెడ్డి, శ్రీమంతుల కొండల్, రావి మధుకర్, వీరగోని రమేష్, మేకల మల్లేష్, సదానందం, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు సన్మానం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోనరావుపేట:** కోనరావుపేట మండలం సుద్దాల ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎరవెల్లి అక్షిత, లక్కం అక్షయలు ఇటీవల ప్రకటించిన ఫలితాలలో ట్రిబుల్ ఐటికి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఈ అంబేద్కర్ వారసులకు అంబేద్కర్ మాల కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వీరికి అంబేద్కర్ చిత్రపటాలను బహుమతులుగా అందించారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో మాల సంఘము అధ్యక్షులు ఎరవెల్లి రాజయ్య, ఉపాధ్యక్షుడు ఎగదండీ రవీందర్, కార్యదర్శి ఎగదండీ మహిపాల్, మాజీ ఉప సర్పంచ్ ఎరవెల్లి నాగరాజు, జగన్, కిషన్, మురళి, రాజు, పవన్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** మండలంలోని పొత్తూరు గ్రామ శివారులో గల బిక్క వాగు వద్ద ఇసుకను లోడ్ చేసి ఇల్లంతకుంటకు తరలిస్తున్న ఇసుక లోడ్ చేసిన ట్రాక్టర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగిందని ఇల్లంతకుంట ఎస్ ఐ కదిరే శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన నిందితుల వివరాలు గన్నేరువరం గ్రామానికి చెందిన చిట్యాల అంజయ్య డ్రైవర్ వృత్తి చేతున్నారు. పొత్తూర్ గ్రామానికి చెందిన కుంభం శ్రీనివాస్ ట్రాక్టర్ ఓనర్ లపై కేసు నమోదు చేసినట్టు తెలిసింది. స్వాధీన పరుచుకున్న వాహనాల వివరాలు ఇసుక తో నింపి ఉన్న ట్రాక్టర్ మరియు ఇరువురుని రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు.

## ముదిరాజ్‌ల సమస్యలపై
# తహసీల్దార్‌కు వినతి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ముదిరాజ్ ల సమస్యలపై తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌ల రిజర్వేషన్‌ను బీసీ డి నుండి బీసీ ఎకు మార్చాలని, ప్రతి డ్యాంలో చేప పిల్లలని వేయాలని,గ్రామాల్లోని చెరువులోని చేపలు మా కులస్తులకే చెందాలని తెలిపారు. కన్వీనర్ తునికి మల్లయ్య, అధ్యక్షులు తునికి మధు, రేగుల పరశురాం, రెడ్డివేని పరుశురాం, తిప్పరవేణి రాజేశం, సభ్యులు తునికి నరసయ్య, రేగుల చంద్రం,దుండిగల పరశురాం, మల్లేశం, రేగుల పరశురాం, కీసరి నరసయ్య, తునికి దేవయ్య, ఎం.బేరి దేవరాజ్, రేగుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడి నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండ్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు .ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తూచ తప్పకుండా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగు నరసయ్య, బాల పోచయ్య, రాజిరెడ్డి మామిడి రాజెల్లయ్య, కాసుపాక శంకర్, పర్స ఐలయ్య, గడ్డం రవీందర్ రెడ్డి, మామిడి తిరుపతి, తిప్పారపు శ్రీనివాస్, ఉస్మాన్ మామిడి రాజయ్య ,కొండికొప్పుల బాలయ్య, కొట్టె (టెలిఫోన్) వెంకన్న,మామిడి రాజమల్లు,మామిడి రాజు, మామిడి రాజెల్లం, శీను, మల్లయ్య, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# సంజయ్.. కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తావా?

- 70శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తించలేదనడం అవాస్తవం
- వెంటనే రైతులకు క్షమాపణలు చెప్పాలి
- రాష్ట మంత్రి పొన్నం ప్రభాకర్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** '70 శాతం మంది రైతులకు రుణమాఫీ వర్ధించడం లేదంటున్న బండి సంజయ్ అది నిరూపించకపోతే నీ కేంద్ర మంత్రి పదవీకి రాజీనామా చేస్తావా..?' రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. తక్షణమే బండి సంజయ్ రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'రైతులకు రుణమాఫీ చేస్తుంటే భరించలేకపోతున్నా రా..? రైతులకు నల్ల చట్టాలను తెచ్చి అణిచివేసే ప్రయత్నం చేసింది మీరు కాదా రైతులకు ఇంతపెద్ద రుణమాఫీ జరుగుతుంటే ప్రశంసించాల్సింది పోయి విమర్శలా. దేశంలోనే ఒక రైతుకు 2 లక్షల రుణమాఫీ చేసింది తెలంగాణ ప్రభుత్వం మాత్రమే మీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ స్థాయిలో రుణమాఫీ అమలు చేశారా.. భారీ వర్షాలకు పంట నష్టపోయిన గుజరాత్ రైతులకు వందల కోట్లు కేటాయించిన మీ ప్రభుత్వం తెలంగాణ రైతుల పంటలు నామా రూపాలు లేకుండా కొట్టుకుపోతే కనీసం ఒక్క రూపాయి అయినా విడుదల చేశారా..?' అని అడిగారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు 2 లక్షల రుణ మాఫీ అమలు చేసిందని అందులో భాగంగా నిన్నటి వరకు లక్ష రూపాయల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. త్వరలోనే లక్షా 50 వేల వరకు, ఆగస్టు లోపు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని అది తెలంగాణ ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.. కానీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడిన తీరు విడ్డూరంగా ఉందని విమర్శించారు..రాష్ట్రంలో 70 శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తించడం లేదంటున్న బండి సంజయ్ అది నిరూపించకపోతే నీ మంత్రి పదవికి రాజీనామా చేస్తావా అని డిమాండ్ చేశారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం భారతదేశ చరిత్రలోనే 2 లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తుంటుంటే దానిని భరించలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు.. గతంలో రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చి రైతులకు ఆత్మహత్యలకు కారణమైన మీరు ఈరోజు  రైతులకు ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం జరుగుతుంటుంటే సమర్థించాల్సింది పోయి.. సమర్థించకపోగా .. విమర్శిస్తున్నారంటే అది మీ కుహనా బుద్ధి అర్థం అవుతుందన్నారు.. మీరు కేంద్రం నుండి రాష్ట్రానికి ఏం తెస్తారో చెప్పండి... రైతులకు ఏం తెస్తారో తెలంగాణ ప్రజలకు చెప్పాలన్నారు. రైతులకు నల్ల చట్టాలను తెచ్చి అణిచివేసే ప్రయత్నం చేసిన మీకు రైతుల గురించి మాట్లాడే హక్కు ఉందా అని ప్రశ్నించారు.. గుజరాత్ లో భారీ వర్షాలు కురిస్తే వందల కోట్లు కేటాయించిన మీ ప్రభుత్వం తెలంగాణ రైతాంగం భారీ వర్షాలకు పంట నామ రూపలేకుండా పోతే పంట నష్ట పరిహారం ఒక్క రూపాయి అయినా విడుదల చేశారా అని ప్రశ్నించారు. తక్షణమే బండి సంజయ్ రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 2019 మీ ఎన్నికల మేనిఫెస్టో లో 60 ఏళ్లు దాటిన రైతులకు పెన్షన్ ఇస్తామన్నారు... ఎంతమందికి ఇచ్చారు... రైతుల మీద ఫసల్ భీమా. భారాన్ని  పెంచారు. ఎరువుల సబ్సిడీలో  75 వేల కోట్లు కోత పెట్టారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలను రెట్టింపు చేశారు.అగ్రికల్చర్ సెస్ పేరుతో పంట ఖర్చులు పెంచారు. బండి సంజయ్ వ్యవహార శైలి చూస్తుంటే గురివింద గింజ నలుపెరుగదు అనే సామెతను గుర్తు చేస్తుంది .రైతులకు జరుగుతున్న కార్యక్రమాన్ని ప్రశంసించే ప్రయత్నం చేయండి..అంతే తప్ప రైతులకు సంబంధించిన ఈ మంచి కార్యక్రమాన్ని విమర్శించే ప్రయత్నం చేయవద్దని డిమాండ్ చేశారు.





## అల్ఫోర్స్‌లో బోనాల జాతర

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** తెలంగాణ రాష్ట్రం సంస్కృతికి బంగారు నిలయం అని, పండుగల పట్ల ఉత్సాహాన్ని పెంపొందించేది తెలంగాణ రాష్ట్రమేనని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్లో నిర్వహించినటువంటి బోనాల జాతరకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు మహాంకాలి మాతకు పూజా కార్యక్రమాన్ని ఆచరించారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీదుర్గా దేవి చిత్రపటానికి మరియు బంగారు బోనానికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాలు అమ్మవారి రూపాలుగా భావిస్తారని, వారి అన్ని సమస్యలను పరిష్కరించుకుంటారని తెలుపుతూ మన రాష్ట్రంటోనే కాకుండా వివిధ రాష్ట్రాలలో బోనాలకు ప్రత్యేకత కల్పించారని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి తల్లి పెద్దమ్మ దయ ఉంచమ్మ, దీవనలు ఇవమ్మ, అంబాభవాన్ని... జగదాంబ భవాన్ని శారదే, పోతరాజుల విన్యాసాలు ఆకర్షింపచేశాయి. పాఠశాల ప్రాంగణాన్ని వివిధ పూలతో మరియు బెలున్లతో చాలా ఆకర్షనీయంగా అలంకరించారు. సుమారు 150 మంది వివిధ వేషాలతో విచ్చేసి పండుగ వాతావరణాన్ని తలంపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఊరూరా కొనసాగుతున్న రుణమాఫీ సంబురాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తంగళ్లపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫి చేయడంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టోనీ ఆధ్వర్యంలో తాడూర్ నుండి జిల్లెల్ల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లెల్ల క్రాసింగ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా టోనీ మాట్లాడుతూ మాట ఇచ్చి ఇచ్చిన హామీని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందంటూ తెలిపారు. అన్నదాతలు అప్పుల పాలు కాకుండా ఆదుకోడానికి రుణమాఫి అనే బృహత్తర కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వము నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటుందని, అటు ఉమ్మడి రాష్ట్రంలో ఇటు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర చరిత్రలో  ఇంత బారి యెత్తున రుణమాఫీ జరగడం ఇదే తొలిసారనీ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని సబ్బండ వర్గాలను ఆదుకోడానికి మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకురావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.




## డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** తిమ్మాపూర్ ఎక్సైజ్ శాఖ సీఐ ఎస్.బాబా ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు రామయ్య అధ్యక్షతన తిమ్మాపూర్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటుసారా, గంజాయి మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ బిక్షపతి, తిమ్మాపూర్ ఎక్సైజ్ శాఖ ఎస్సైలు భారతి, శ్రీకాంత్, హాజరై మాట్లాడారు. యువత ఆలోచనలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ కు మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని యువత పెడదారి పట్టకుండా ఉండేందుకు కాన్షిమోస్ఎస్ క్లబ్బు ఏర్పాటు దోహద పడుతుంది అని విద్యార్థులకు తగు సూచనలు, అవగాహన కల్పించారు.

## రుణమాఫీ ఖాతాల్లో జమ కాకుంటే ఆందోళన వద్దు

**మండల వ్యవసాయ అధికారిని కలవండి**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ప్రకటించిన మొదటి విడతలో లక్ష రూపాయలు ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే కొంత మంది రైతులకు డబ్బులు జమ కాలేవని ఆందోళన చెందాల్సిన భయం లేదని మీ దగ్గరలో ఉన్న మండల వ్యవసాయ అధికారి ని సంప్రదించ వచ్చని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి పి మహేష్ ఒక ప్రకటన లో తెలిపారు. బెజ్జంకి మండలలో కూడా కొంత మంది రైతులకు ఖాతాల్లో జమ కాలేవని పిర్యాదులు వస్తున్నాయని అవి మండల వ్యవసాయ అధికారి  నీ సంప్రదించి అక్కడ తెలియజేస్తే మీకు ఖాతాల్లో జమ అయ్యేలా  చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలో  మొదటి విడతలో 2023 మందికి రుణమాఫీ మంజూరు కాగా పదుల సంఖ్యలో కొంత మంది రైతులకు ఖాతాల్లో జమ కాలేవని తెలిసిందని అలాంటి వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ విడుదల



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ గన్నేరువరం:** ఈనెల 26 నుంచి 28 వరకు హైదరాబాదులో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ను మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం  స్థానిక ఎస్సై తాండ్ర నరేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ చందు, ఉపాధ్యక్షుడు ఇనుకొండ దత్తాద్రి, సంయుక్త కార్యదర్శి మఠం ప్రసాద్, మండల అసోసియేషన్ అధ్యక్షుడు రాపోలు సతీష్, ఉపాధ్యక్షుడు ఇనుకొండ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి జీల వెంకటేష్, సభ్యులు గంగాధర మహేందర్, మఠం రాజు, అనగల్ల అనిల్, చిప్ప హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.